# బడి పిలుస్తోంది - 3

పల్లవి : వినరా వినరా విద్యార్థి
వింటే నీకు మేలు కలుగును ..వినరా..

చరణం: ప్రభుత్వ పాఠశాలల్లో
ఉన్నాయెన్నో సౌకర్యాలు ..ప్రభుత్వ..
ఇస్తారు ఉచితంగా
పుస్తకాలు యూనిఫాములు ..వినరా..

చరణం: విద్యలోన నాణ్యత ఉంది .... ఉంది ఉంది .. ఉంది ఉంది
బోధనలో మెళకువ ఉంది .... ఉంది ఉంది .. ఉంది ఉంది
విద్యలోన నాణ్యత ఉంది - బోధనలో మెళకువ ఉంది
ప్రయోగాలు ప్రాజెక్టులు - అమలు పరిచే వీలుంది ..వినరా..

చరణం: హాస్టళ్ళతో అనుసంధానం .... అనుసంధానం .. అనుసంధానం
లేకుంటే బస్సు పాసులు .... బస్సు పాసులు .. బస్సు పాసులు
హాస్టళ్ళతో అనుసంధానం - లేకుంటే బస్సు పాసులు
ఉచిత మధ్యాహ్న భోజనం - అందమైన గ్రంథాలయము ..వినరా..

చరణం: వేల కొలది డబ్బులు పోసి .... డబ్బులు పోసి .. డబ్బులు పోసి
చదవాల్సిన అవసరమేమి .... అవసరమేమి .. అవసరమేమి
వేల కొలది డబ్బులు పోసి - చదవాల్సిన అవసరమేమి
ఉచితంగా మంచి విద్యను - నేర్చుకునే వీలుంది ..వినరా..

( ఇది **'వినరా వినరా ఓ నరుడా బ్రహ్మం మాట పొల్లు బోదురా'** ........ పాటకు పేరడీ )

**రచన**
**వి.నాగమూర్తి**


NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com